ప్రకాశం జిల్లా తేది:26.02.2024

✳కనిగిరి డిఎస్పీ పోలీస్ కార్యాలయమును ఆకస్మిక తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పరమేశ్వర రెడ్డి ఐపియస్ గారు

✳సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు, నేర నియంత్రణ, నేరాల ఛేదన మరియు శాంతి భద్రతల పరిరక్షణ, ఎలక్షన్ సంబంధిత వివరాలు తదితర అంశాలపై ఆరా

✳పెండింగ్ కేసులపై అధిక దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలి: జిల్లా ఎస్పీ గారు

✳నేరాల కట్టడికి, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

✳రానున్న ఎలక్షన్ దృష్ట్యా పోలీస్ అధికారులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలి... ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి

జిల్లాలోని పోలీస్ కార్యాలయం/స్టేషన్ల యొక్క స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడంలో భాగంగా మంగళవారం కనిగిరి సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంను జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. కనిగిరి డిఎస్పీ, సీఐలు, ఎస్సైలు లతో సమావేశం నిర్వహించి సబ్ డివిజన్ లోని పోలీస్ సర్కిళ్లు, స్టేషన్లు వివరాలు, వాటి పరిధిలో ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయి, సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు, నేర నియంత్రణ, నేరాల ఛేదన మరియు శాంతి భద్రతల పరిరక్షణ, గత ఎలక్షన్ సంబంధించి ఎలాంటి నేరాలు, సంఘటనలు జరిగాయి తదితర అంశాలపై పోలీస్ స్టేషన్ల వారీగా పోలీస్ అధికారులను ఎస్పీ గారు ఆరా తీసి పలు సూచనలు తెలియజేసారు.

పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని, మర్డర్, POCSO/రేప్ వంటి గ్రేవ్ కేసులలో దర్యాప్తు వేగాన్నిపెంచి సరైన సాక్ష్యాధారాలు సేకరించి నేరస్థులకు శిక్ష పడేలా కృషి చెయ్యాలని, సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, పెట్రోలింగ్/బీట్స్ ముమ్మరం చేయాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ క్రమబద్దీకరణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

ఎన్నికలు సమీపిస్తున్నందున సబ్ డివిజన్ అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో సమస్యాత్మక/అతి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గ్రామ సందర్శ న చెయ్యాలని, గ్రామాల్లోని రాజకీయ నాయకులు, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి అవగాహన కల్పించాలని, గ్రామాల్లో అశాంతి, అలజడులు, ఎలాంటి అల్లర్లు, సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రణాళిక బద్ధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్షన్ కమిషన్ వారి మార్గదర్శలకు అనుసరిస్తూ ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా, ఎన్నికలు నిష్పక్షపాతంగా మరియు పారదర్శకంగా ముగిసేలా పోలీస్ శాఖ తరుపున అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

స్టేషన్ లో వివిధ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. విధి నిర్వహణలో వారు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ గారు తెలియచేసినారు.

అనంతరం కనిగిరి డిఎస్పీ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.

ఎస్పీ గారి వెంట కనిగిరి డిఎస్పీ రామరాజు, కనిగిరి సిఐ వెంకటేశ్వరరావు, పామూరు సిఐ రామ నాయక్ , కొండెపి సిఐ పాండురంగారావు, సబ్ డివిజన్ ఎస్సైలు మరియు సిబ్బంది ఉన్నారు.




PRAKASAM POLICE
PRAKASAM
POLICE


PRAKASAM POLICE
PRAKASAM
POLICE

